విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 04, ఫిబ్రవరి 2024 4 పేజీలు

కావ్య క్రిష్ణారెడ్డిని కలిసిన జబర్దస్త్ నటుడు శాంతి స్వరూప్

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డిని జబర్దస్త్ నటుడు శాంతి స్వరూప్ శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. క్రిష్ణారెడ్డి ని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కావలి ఎమ్మెల్యేగా గెలుపొంది మరిన్ని సేవా కార్యక్రమాలు, కావలి అభివృద్ధికి కృషి చేయాలని, మా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్వరూప్ తెలిపారు.

రైతుల పక్షపాతి సీఎం జగన్ - మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో 2.60 లక్షల ఎకరాల చుక్కల భూములకు పరిష్కారంచూపించి రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి వెల్లడించారు. శనివారం పొదలకూరు మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామంలో47.50 లక్షల రూపాయల ఖర్చుతో వేసిన అంతర్గత రోడ్లు, సైడ్ కాలువలనుమంత్రి ప్రారంభోత్సవం చేసారు. ఆగ్రామంపంచాయతీపరిధి లోని257కుటుంబాలవారికి303 ఎకరాలు భూమి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ దశాబ్దాలుగా బ్రిటిష్ కాలం నుండి పెండింగ్‌లో ఉన్న చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేసి, ప్రభుత్వ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి, ఆ సమస్యలను పరిష్కరించి రైతులకు పట్టాలను పంపిణీ చేసి, రైతుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని మంత్రి పేర్కొన్నారు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో 326 ఎకరాల చుక్కల భూములకు పరిష్కారం చూపించామన్నారు. అనాదిగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు పంపిణీ చేసే దిశగా చర్యలు చేపట్టి నావురు పల్లి రెవెన్యూ గ్రామంలో 277 కుటుంబాల వారికి 517 ఎకరాలు పట్టాలు పంపిణీ చేయగల్గామన్నారు. చెన్నారెడ్డి పల్లి గ్రామంలో "గడప గడప" కార్యక్రమంలో వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కరించడంతోపాటు, ఈ గ్రామానికి కావలసిన ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చామన్నారు. వైయస్సార్ ఆసరా

2లో

కాకాణి మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్ కాదు.. మినిస్టర్ ఫర్ మనీ కలెక్షన్ : మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వెంకటాచలం మండలం జోసఫ్ పేట సమీపంలోని సర్వేపల్లి రిజర్వాయర్ను టీడీపీనాయకులు, ఆయకట్టురైతులతో కలిసి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులుమాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో నాగం జనార్దన్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు తాను61 గ్రామాలకు గ్రామీణ సురక్షిత మంచినీటిపథకాన్నిమంజూరుచేయిస్తే ఆపథకాన్ని కాకాణి మూయించి వేశాడన్నారు. సర్వేపల్లి రిజర్వాయర్ లో సాగునీరు లేకుండా చేసి భారీ గోతులు పెట్టి ఎర్రమట్టిని పెద్ద ఎత్తున అక్రమంగా తరలించి కోట్లరూపాయలను దోచుకుంటున్నారని విమర్శించారు. నాడు తాము ఫిర్యాదు చేస్తే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిపై కేసు నమోదు చేశారు.. ఆ కేసు ఏమైందో తెలియదు. తెల్ల బంగారాన్ని దుమ్ములేపుతుంటే, సిలికాను విచ్చలవిడిగా అమ్ముకుంటుంటే కోట్ల రూపాయలు పోతుంటే కేసులు పెట్టే దమ్ము జిల్లాలో కలెక్టర్, ఎస్పీలకు లేవన్నారు. వారిద్దరు కలిసి కాకాణి పాద సేవ చేస్తూ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని విమర్శించారు. ఎంతైనా దోచుకోండి మాకుకొంత ఇచ్చుకోండి అన్నతీరులో వారిద్దరు ఉన్నారు అని సోమిరెడ్డి విమర్శించారు. కరోనా సమయంలో ఒడ్లుదండుకొని కాకాణి కరోనా ప్యాలెస్ ని నిర్మించాడుసర్వేపల్లి రిజర్వాయర్ లో ఇష్టం వచ్చినట్లు ఎర్రమట్టిని ఎత్తుకొని ఎందుకు పనికిరాకుండా సర్వనాశనం చేశారు నక్కల కాలువలో వేలుపెట్టి11కోట్లు దోచుకున్నాడు. జిల్లా ఇంచార్జ్ మంత్రిఅంబటి రాంబాబుకు డ్యాన్సులు వేసుకునేందుకు సమయం సరిపోవడం లేదుఒకరికి ఏమో క్యాష్ లెక్క పెట్టుకోవడానికి సమయం సరిపోవడం లేదుమరొకరికేమో డ్యాన్సులు వేసుకునేందుకే సమయం సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు, కోడూరుచెరువులుఇలాచెప్పుకుంటూ వెళ్తే అన్ని చెరువులు ఎందుకు పనికి రాకుండా చేసిన ఘనత కాకాణిదే రాష్ట్రంలో ఇరిగేషన్ను అడ్డం పెట్టుకొని దోచుకున్నకాడికి దోచు

కున్నంతగా దోచేశారుసర్వేపల్లి రిజర్వాయర్ కింద 25 వేల ఎకరాల ఆయకట్టు ఉంటే రైతుల భవిష్యత్తును పక్కనపెట్టి మరి, ఎర్ర మట్టిని తోలుకొని కాకాణి రూ.కోట్ల రూపాయల దోచుకున్నాడు. దెబ్బతిన్న సర్వేపల్లి రిజర్వాయర్ ను పరిశీలించేఅంతా తీరిక ఇరిగేషన్ ఉన్నతాధికారులకు లేదా2015లో భారీ తుఫాన్, వరదలు వచ్చిన సమయంలో ఆనాటి జిల్లా ఇన్చార్జ్ మంత్రి శిద్ధ రాఘవరావుతో కలిసి తానుఎమ్మెల్సీగాసర్వేపల్లిరిజర్వాయర్ను దగ్గరుండి పర్యవేక్షించాను ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సైతం సర్వేపల్లి రిజర్వాయర్ వద్దకు తీసుకుని వచ్చాం నేడు అందుకు భిన్నంగా వైసీపీ ప్రభుత్వం కానీ, మంత్రులు వున్నారు రైతులను ఆదుకోలేని వాడు మంత్రినా. చేతకాని మంత్రి ఎందుకు.సీఎం దగ్గరకు ధైర్యంగా వెళ్లి జీవో తీసుకురాగలడా అని సోమిరెడ్డి ఘాటుగాకాకానిపై విమర్శకురిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రావూరి రాధా కృష్ణమనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, రావూరి పద్మనాభ నాయుడు, పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి, మురళిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

అధికారుల మౌనం.. కాంట్రాక్టర్లకు కాసుల వర్షం.?

కందుకూరు-విశాలాంధ్ర రూరల్ : రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి అక్రమాలకు ఎక్కడ చోటు లేకుండా పరిపాలన సాగిస్తు న్నారని ప్రజలలో అభిప్రాయం ఉంది. కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి సైతం అవినీతిని అన్యాయాన్ని దరిచేరనీయకుండా కందుకూరులో పరిపాలన సాగిస్తు ప్రజాభిమానాన్ని కొన్న నాయకులలో ఒకరు. అటువంటి నాయకులు ఉన్న కందుకూరులో కొంత మంది కాంట్రాక్టర్ల పనితీరు చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. కందు కూరులో అసలు కాంట్రాక్టర్లు ఉన్నా సబ్ కాంట్రాక్టర్ల పనితీరు విమర్శలకు దారి తీసే విధంగా కందుకూరులో కొనసాగుతుంది. అధికారుల పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్‌లు తమ ఇష్టానుసారంగా నిర్మాణ పనులు చేస్తూ ప్రజలతో ఆడుకుంటున్నారని కందుకూరులో చర్చనీయంగా మారింది. ప్రస్తుత ప్రభుత్వంలో పనులు చేసిన బిల్లులు సక్రమంగా రావడం లేదని పలు కాంట్రాక్టర్లు నుండి వ్యతిరేకత కూడా వస్తుంది. అయితే కొంతమంది కాంట్రాక్టర్లు మాత్రం మా బిల్లులు ఎలాగైనా తెచ్చుకుంటామని వచ్చిన ప్రతి కాంట్రాక్ట్ పనిని వారికి నచ్చినట్లు వేసుకు పోతున్నారని ఆరోపణలు పట్టణంలో వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని బండపాలెం, శ్రీరామ్ కాలనీ వద్ద ప్రధాన కాలువ నిర్మించడంలో ఆక్రమనదారులను సపోర్ట్ చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నా అధికారుల మౌనం వహించటం వెనుక మర్మం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా అక్కడ చేపడుతున్న నిర్మాణాలను ప్రశ్నిస్తే కాంట్రాక్టర్ తో పాటు సబ్ కాంట్రాక్టర్ అధికార పార్టీ నాయకులు కావడంతో ఆక్రమణ దారుల ద్వారా ఇబ్బందులకు గురిచేస్తారని భయాందోళనలో ఉన్నట్లు సమాచారం. నిజానికి అక్కడ నిర్మిస్తున్న కాలువ స్థానంలో గతంలో కూడా కాలువ ఉండేది అప్పటి పరిస్థితుల్లో ఎక్కువ వర్షం వచ్చినప్పుడు కాలువ ద్వారా వచ్చే మురుగు నీరు లోపల ప్రాంతంలో ఉన్న ప్రజల ఇళ్లల్లోకి వెళ్లిన సంఘటనలు కూడా ఉన్నాయి. అయితే

2లో

తాహసిల్దారును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - మనుబోలు : విశాఖపట్నంలో తాహసిల్దార్ రమణయ్య ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మనుబోలు తాహసిల్దార్ శివకృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం తాహసిల్దార్ హత్యకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అసోసియేషన్ నిరసన తెలుపుతున్న నేపథ్యంలో మనుబోలు రెవెన్యూ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి రెవెన్యూ సిబ్బంది తాహసిల్దార్ శివకృష్ణ ఆధ్వర్యంలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాహసిల్దార్ రమణయ్య హత్యకు కారకులైన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో రెవిన్యూ అధికారులపై ఎలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వారిని శిక్షించాలని కోరారు. విశాఖపట్నంలో తాహసిల్దార్ విధులు నిర్వహిస్తూ విజయనగరం జిల్లాకు ఎన్నికల బదిలీపై వెళ్లడం జరిగిందని తెలిపారు. అత్యంత కిరాతకంగా ఈ హత్యకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, రీసర్వే తాహసిల్దార్ శివప్రసాద్, మండల సర్వేయర్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ అమీర్ భాష, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వోలు బుజ్జియ్య, అఖిల్, నాగార్జున రెడ్డి, నాగేశ్వరరావు, సీనయ్య, భగవాన్, సుబ్రహ్మణ్యం, సచివాలయం సర్వేర్లు, మధు, శివ ,వంశీ, పాల్గొన్నారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోండి- కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నగర పాలకసంస్థపరిధిలోఅర్హులైన వారందరూఓటరుగానమోదుచేసుకుని,ఓటర్లంతాఓటుహక్కునుసద్వినియోగ పర్చుకోవాలని కమిషనర్, ఈఆర్ఓ వికాస్ మర్మత్ కోరారు. ఓటరు నమోదు అవగాహన కోసం రెండుభారీ ప్రచార వాహనాలను శనివారం నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణం నుంచి కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో కమిషనర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గఈఆర్ఓగావివిధ ఓటరు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రచార వాహనాలతో ఓటరు నమోదుపైచైతన్యంపెంచుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 60 ప్రచార వాహనాలతో పాటు ఓటరు అవగాహనా క్యాంపులను నగర వ్యాప్తంగానిర్వహించామని కమిషనర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రణాళికాబద్ధంగానిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్" అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందించి ప్రోత్సహించిందని కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త ఓటరుగా ఎన్ వీఎస్ పి ఓటర్ సర్వీస్ యాప్ల ద్వారా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. సందేహాలను నివృత్తి చేసుకునేందుకు యాప్ను సందర్శించాలని కమిషనర్ సూచించారు. ఓటరు నమోదుకు, ఇతర వివరాలకు యాప్ ద్వారాఆన్లైన్లో సేవలుపొందగలరని కమిషనర్ సూచించారు. ఈ ర్యాలీలో సిటీ ప్లానర్ దేవీ కుమారి,ఎలక్షన్ డిటి మాధవి,సూపర్ వైజర్లు,బిఎల్ఓలు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం జగన్ - మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి)

పథకం ద్వారా ఈ ఒక్క గ్రామానికి 63 లక్షల 16 వేల రూపాయలు అందించామన్నారు. ముఖ్యమంత్రి హామీఇచ్చిన విధంగా వైయస్సార్ చేయూత పథకం క్రింద 75 వేల రూపాయలు మహిళల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి, మూడు విడతలు పంపిణీ చేసి, నాలుగో విడత ఫిబ్రవరి 16వ తేదీ మహిళల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.18,750/- వంతున నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. వై.యస్.ఆర్. కాపు నేస్తం, నేతన్న నేస్తం, ఇబిసి నేస్తం వంటి మరెన్నో పథకాలను రూపకల్పన చేసి, సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. ఈ గ్రామంలో నన్ను ఆదరించి, అభిమానించిన మీ ఇంటి బిడ్డగా మీకు అవసరాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందనిమంత్రితెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వసంతకుమారి,ఎంపీడీవో మహమ్మద్ రఫీ, జడ్పిటిసిటి. నిర్మలమ్మ, యంపిటిసి నోటి సబ్బరత్నమ్మ, సర్పంచ్ వెలిమిరెడ్డి భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వైసీపీ ఖాళీ అవుతోంది..సోమిరెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు: కాకాని గోవర్ధన్ రెడ్డి మంత్రి అయ్యాక ఆ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేయడమే కాకుండా, మరి కొంతమంది ఎమ్మెల్యేలు కూడా వైసిపిని వీడేందుకు సిద్ధంగా ఉన్నారని దీంతో జిల్లాలో వైసిపి ఖాళీ అయ్యే అవకాశం ఉందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం బాబు ష్యూరిటీభవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం మండలంలోని మల్లూరు పంచాయతీ పరిధిలోని కుమ్మరమెట్ట, మల్లూరు హరిజనవాడ, మల్లూరు కేంద్రంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరు గ్యారంటీల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయనకు మహిళలు ఆయనకు మహిళలు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలను సిద్ధం సిద్ధం సభలను ఏర్పాటు చేస్తున్నాడని తెలిపారు. అక్రమ కేసులకు, కల్తీ మద్యం తాగించేందుకు, రైతులు ఆత్మహత్య చేసుకునేందుకు, అప్పులలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేసేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు వీడి వెళ్లిపోతున్నారని తెలిపారు. మంత్రిగా కాకాని గోవర్ధన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నుండి జిల్లాలోని జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం ఇతర జిల్లాలకు పారిపోతున్నారని డీఎస్సీ నోటిఫికేషన్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందుగా ప్రకటించడం నిరుద్యోగులను మోసం చేయడమేనని ఆయన తెలిపారు. జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా ఉన్న అంబటి రాంబాబు, వ్యవసాయ మంత్రిగా ఉన్న కాకాని గోవర్ధన్ రెడ్డిలు సోమశిల జలాశయం ఆప్రాన్ దెబ్బతినిందని వెంటనే దాని ఏదో ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని నిపుణుల కమిటీ సిఫార్సు చేసిన నేటికీ కందలేరు, సోమశిల జలాశయాల కారణంగా జిల్లా ప్రజలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. చిత్తూరు నెల్లూరు జిల్లాలలో ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు, చెన్నై, తిరుమలకు తాగునీటి సరఫరా చేయాల్సి ఉందన్నారు. ఇలాంటి ప్రాజెక్టులకు మరమ్మతులు చేయకపోవడం విచారకరమన్నారు. సర్వేపల్లి రిజర్వాయర్ కూడా దెబ్బతిన్నాదని, వీటిని పరిశీలించేందుకు కూడా ఇద్దరు మంత్రులకు సమయం లేకపోవడం ఏమిటి ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు ఒక టీఎంసీ సామర్థ్యం కలిగిన ప్రాజెక్టు వరదలకు కొట్టకొని పోతే అనేకమంది మరణించ మే కాకుండా అనేక గ్రామాలు పుట్టుకుపోయాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మల్లికార్జున యాదవ్, నాయకులు చిన్న యాదవ్, తిరుమల యాదవ్, కొత్తపల్లి రమేష్, పల్లికొండ సీనయ్య, ఏకొల్లు కోదండరామయ్య, షఫీ ఉల్లా, అక్కయ్యగారి ఏడుకొండలు, ఎల్లం గారిచిన్న రమణయ్య, ఎల్లయ్య, బొలిగర్ల శీను, ముని రెడ్డి, రవి, మనీ, భాస్కర్ రెడ్డి, అలిముత్తు, దీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల మౌనం.. కాంట్రాక్టర్లకు కాసుల వర్షం.?

(మొదటి పేజీ తరువాయి)



క్రమకమైన ఆ ఏరియాలో కందుకూరు నుండి పోతురాజు మిట్ట మీదుగా ఉలవపాడు వరకు ప్రధాన రోడ్డును వేయడం జరిగినది. ఆ క్రమంలోనే అక్కడ ఉన్న కాలువను వెడల్పు చేసే క్రమంలో నిర్మాణాలు చేపడుతున్నారు. ఇది వరకే ఆ కాలువపై కొంతమంది గృహ నిర్మాణాలను చేపట్టినా అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉన్నారు. ప్రస్తుతం ఆ కాలువను మరింత వెడల్పు పెంచే క్రమంలో చేపట్టిన నిర్మాణాలు కూడా అక్కడి ప్రజలను ఇబ్బంది కలిగించే విధంగా ఉండటం ఆశ్చర్యం. ఈ విషయమై స్థానికులు కాలువలను నిర్మించే సందర్భంగా లోపల ప్రాంతంలో ఉండే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాలను చేపట్టాలని గత మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహార్ కు అక్కడివారు విన్నవించుకున్నారు. అక్కడ జరిగే నిర్మాణ పనులను తాత్కాలికంగా మూడు రోజులను నిలిపివేయడం జరిగింది. అయితే ప్రస్తుతం ఎస్. మనోహార్ బదిలీలపై కందు కూరు నుంచి వెళ్లిపోవడంతో పర్యవేక్షించాల్సిన అధికారులు నత్తనడకన కాలాన్ని వృధా చేస్తూ కాంట్రాక్టర్లకే సపోర్టుగా నిలబడటం పట్ల అక్కడి స్థానికులు ఆశ్చర్యానికి గురవు తున్నారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్ విద్యాధరిని వివరణ కోరగా సమస్య నా దృష్టికి రావడం జరిగిందని నిర్మాణ పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాలువ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

సబ్ కలెక్టర్ విద్యాధరి వివరణ :- సైడ్ కాలువ నిర్మాణాలను పరిశీలిస్తాం. నిబంధనల ప్రకారం సైడ్ కాలువల నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని నేషనల్ హైవే రోడ్డు పనుల నిమిత్తము 11 కేవీ లైన్లు అడ్డం గా ఉన్నందున వాటిని తొలగించి నూతనం గా నిర్మించిన టవర్ ల మీదకు లైన్ లు లాగేందుకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది ఇందులో భాగంగా వాలేటివారి పాలెం మండలము లోని రోళ్ల పాడు, లింగపాలెం, అమ్మపలెం, బంగారక్క పాలెం, బండివారి పాలెం 5 గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు విద్యుత్ సరఫరా అంతరాయం వుంటుందన్నారు.రైతులకు 9 గంటల కరెంట్ 3 ఫేస్ కరెంట్ ఇవ్వబడును .

పలువురిని పరామర్శించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని రామస్వామి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పలువురిని కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి శనివారం పరామర్శించారు. ప్రమాదంలో గాయపడ్డ కావలి పట్టణంలోని 11వ వార్డు తెలుగుదేశం పార్టీ నేత మైనంపాటి ఏసురత్నం ని కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రమాద ఘటనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాదం జరిగి రామస్వామి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బోగోలు మండలం అలిచర్ల బంగారుపాలెం కు చెందిన బసవంగారి లక్ష్మయ్య ని కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను అడిగి ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటించాలని లక్ష్మయ్య కి సూచించారు. అనంతరం ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి రామస్వామి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బోగోలు మండలం తాటిచెట్ల పాలెం గ్రామానికి కొండూరు చిట్టిబాబు ని కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శించారు. డాక్టర్ల సూచనలు పాటించి, సమయానికి మందులు వేసుకొని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు. అనంతరం ఆరోగ్యం సరిగా లేక రామస్వామి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జలదంకి మండలం అన్నవరం గ్రామానికి చెందిన పత్తి శ్రీనివాసులు ను కావ్య క్రిష్ణారెడ్డి పరామర్శించారు. వారి కుమారునితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ రామస్వామి ని కలిసిన కావ్య క్రిష్ణారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని క్రిష్ణారెడ్డి కోరారు.

రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :జనవరి 20 నుండి ఫిబ్రవరి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ రహదారిభద్రతామాసోత్సవాలు - 2024 లలో భాగంగా గీతాంజలి కళాశాల నందున్యయంగాఅవగాహనకల్పించినయస్పి.తిరుమలేశ్వర రెడ్డి. రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం, విశ్రాంతి లేకుండా ఎక్కువ దూరం వాహనం నడపడం, వ్యతిరేక దిశలో ప్రయాణించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించక పోవడం, అతివేగం, లైసెన్సేకుండా వాహనాలు నడపడం, టర్న్ తీసుకునేటప్పుడుఅద్దంలో చూడకపోవడమేప్రమాదాలకు ప్రధాన కారణాలు.విద్యార్థిదశనుండేరోడ్డు భద్రతనిబంధనలపైతప్పక అవగాహనకలిగిఉండాలి.కుటుంబంలోఏవ్యక్తిఅయినాప్రమాదంలోవ ఎరణించినవారికుటుంబాలుచిన్నాభిన్నమవుతాయని,వాహనాలను నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటిస్తూ తమ ప్రాణాలకు ప్రమాదం సంభవించకుండా చూసుకోవాలన్నారు. వాహనదారులు సీటు బెల్టు ధరించక పోవటం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికారపార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు చట్టపరంగా తీసుకునే చర్యలను గురించి వివరించారు. రహదారి భద్రత, మోటార్ వాహనాల చట్టం నిబంధనలు పాటించడం మన అందరి బాధ్యతఅని,రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యమని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈఅవగాహన కార్యక్రమంలోఅడిషనల్ యస్.పి.(అడ్మిన్),(క్రైమ్స్), ట్రాఫిక్, రూరల్ డీఎస్పీ, గీతాంజలి కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిల సమావేశం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లతో సమీక్ష సమావేశం శనివారం జరిగింది. మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు, పరుచూరి అశోక్ బాబు , నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వ రావు మాజీ శాసన సభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా, కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం పార్టీ కార్యక్రమాలపై మండలాల వారీగా సమీక్ష చేసి పలు సూచ నలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం,వేముల గోపాలరావు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బొల్లినేని నాగేశ్వరరావు, బొద్దులూరి కొండలరావు, గొంది నర్సింగరావు, చిలకపాటి మధు, వద్దేళ్ల రవిచంద్ర, ఉమ్మనేని సుబ్బారావు, ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, పోల్పోయిన శ్రీను, బెల్లం కృష్ణమోహన్, సుదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

రహదారి భద్రత అవగాహనకై బైక్ ర్యాలీ



విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ఈరోజు అనగా 03.02.2024 న ఉదయం 11 గంటలకు రవాణా మరియు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పెట్టుకోవటం వలన కలుగు ప్రయోజనములగురించి వివరిస్తూ బైక్ ర్యాలిని నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమము కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా రూరల్ పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలిని నిర్వహించారు. కావలి ప్రాంతీయ రవాణా శాఖాధికారి శ్రీ వై సుధాకర్ రెడ్డి ప్రసంగించారు. కందుకూరు ఎం.వి. ఐఎస్ కె. ఎండి. రఫీ ప్రసంగించారునడుపుడు తగు జాగ్రత్తతో ఎదుటి వాహనములను గమనిస్తూ నడపాలన్నారు.

వ్యవసాయ కళాశాలను సందర్శించిన మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక శ్రీ మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలను నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి శనివారం సందర్శించారు కళాశాల డీన్ డాక్టర్ టి గోపికృష్ణతో ముచ్చటించి కళాశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు భవిష్యత్తును వ్యవసాయ కళాశాలను యూనివర్సిటీగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని పేర్కొన్నారు రాష్ట్ర మాజీ మంత్రి దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి శృతి వనాన్ని ప్రభుత్వం ఐదు కోట్ల తో నిర్మిస్తుందని తెలిపారు ఉదయగిరి దుర్గాన్ని టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ షేక్ గాజుల తాజుద్దీన్ వైఎస్ఆర్సిపి బిసి నాయకులు మట్ల రామయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి రూ.6,59,651 ఆదాయం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండల పరిధిలోని మాలకొండ పుణ్యక్షేత్రంలో కొలువుతీరి భక్తుల పాలిట కోరిన కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారంగా విరాజిల్లుతూ నిత్యం రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా భక్తుల నమ్మకాలను నిజం చేస్తున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి భక్తుల ద్వారా రూ.659651 రూపాయలు ఆదాయం లభించినట్లు దేవస్థానం ఆలయఅధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్తరం ద్వారా 5300 కుంకుమార్చన ద్వారా 22840 తలనీలాల ద్వారా 23 450 రూపాయలు వాహన పూజల ద్వారా 2880 రూపాయలు ప్రత్యేక దర్శనం ద్వారా 1 41,800 స్థల పురాణం ద్వారా 1020 గదుల అద్దెల ద్వారా 29330 రూపాయలు కావాలా విక్రయం ద్వారా 4800 లడ్డు ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.1,76925 అన్నదాన విరాళాల ద్వారా 2, 31176 రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు.

అందరికీ ఆదర్శం కర్పూరి ఠాగూర్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి, అందరికీ ఆదర్శప్రాయుడు కర్పూరి ఠాగూర్ అని నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షుడు ఏలూరు రంగారావు కొనియాడారు. బీహార్ తొలి బీసీ ముఖ్య మంత్రి దివంగత నేత జననాయక్ కర్పూరి ఠాగూర్ కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ సొసైటీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నెల్లూరులోని నాయి బ్రాహ్మణ కళ్యాణ మండపం అభినందన సభ నిర్వహించారు. తొలుత బీసీ నాయకులు ఠాగూర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆయనను గుర్తించి భారతరత్న ఇవ్వడం హర్షనీయమన్నారు.

పలువురికి సన్మానం :ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యుడు తాళ్లూరు రవి, రంగనాయకుల స్వామి ఆలయం పాలక మండలి సభ్యురాలు వీరేపల్లి పద్మజ ను సన్మానించారు. కార్యక్రమంలో నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు తాళ్లూరు రాము , నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి వినుకొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి ప్రభాకర్ రావు, కళ్యాణ మండపం అధ్యక్షుడు కె వి సుబ్బారావు, నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షుడు ఆర్యాట్ కుమార్, పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు రాపూరు మండల ప్రత్యేక సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరుమండల ప్రజా పరిషత్ కార్యాలయం మం డల ప్రజా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశము ఆదివారం ఉదయం గం.10.30లకు జరుగుతుంది. సమావేశ మునకు అందరు మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సర్పంచ్‌లు హాజరుకావాలి.

మైనార్టీలకు న్యాయం చేసిన జగన్ : ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : తెలుగుదేశంపార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన అబ్దుల్ అజీజ్కు టీడీపీ గొంతు కోస్తే. మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు ఎమ్మెల్యే స్థానం కేటాయించారని ఇది సామాజిక న్యాయమని నిదర్శనమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జిగా ప్రకటించడంతో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు ఎంపీ కార్యాలయంలో శనివారం పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. అనంతరం ఖలీల్ అహ్మద్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు న్యాయం చేసే ఒకే ఒక్క పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాజకీయాలకతీతంగా నెల్లూరు నగరం, నెల్లూరు జిల్లాలో ముస్లింలందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. బారాషాహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఖాద్రి మాట్లాడుతూ ఒక సామాన్యుడికి సీఎం నెల్లూరు సిటీ ఇన్చార్జి గా ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ సత్తార్, బారాషాహిద్ దర్గా చైర్మన్ ఇస్మాయిల్ ఖాదరి, మాజీ చైర్మన్ రజాక్, ఉమర్, రియాజ్, జాకీర్, అలీబాయి మౌలాలి, అంజాద్, సిహెచ్ సూరిబాబు, పలువురు ముస్లిం, మైనార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన మహిళా కౌన్సిలర్లు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటికి నూతనంగా కమిషనర్ గా వచ్చిన షేక్ ఫజులుల్లాను ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్ మహిళా కౌన్సిలర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సమిష్టి సహకారంతో మున్సిపాలిటిని అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా కౌన్సిలర్లు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వారిలో 7వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం, 8వ వార్డు కౌన్సిలర్ పుచ్చులపల్లి రాధిక, 9వ వార్డు కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, 11వ వార్డు కౌన్సిలర్ గుడి సంధ్య, 13వ వార్డు కౌన్సిలర్ తోకల తిరుపతమ్మ,మున్సిపల్ ఆర్ఐ ఖాశీం ఉన్నారు.

ఎల్ కె ఆద్వానికి భారతరత్న రావడం హర్షణీయం

విశాలాంధ్ర-ఆత్మకూరు: బిజెపి సీనియర్ నాయకులు లాల్ కృష్ణ ఆద్వానీ భారతరత్న రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు కుడుముల సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మంపడంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులందరూ గర్వపడే విషయమన్నారు. తన తుదిశ్వాస వరకు దేశ సేవ కోసం అద్వాని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు. ఆయన వెంట బిజెపి నాయకులు ఉన్నారు.

బిజెపి మండల సమావేశం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఈ నెల 9వ తేది నుండి 11వ తేది వరకు భారతీయ జనతాపార్టీ దేశవ్యాప్తంగా నిర్వహించనున్న గావ్ ఛలో కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్, రూరల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు వాసిపల్లి సుధాకర్ రెడ్డి, కరటంపాటి సుధాకర్ లు మాట్లాడుతూ నరేంద్రమోడి గత 9 సంవత్సరాల పాలనా కాలంలో ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ లబ్దిదారులను కలసి వారి స్పందన తెలుసుకుంటూ పార్టీని అడ్డుగుస్థాయి నుండి బలోపేతం చేయడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ ఉప్పులూరు నరసింహులు నాయుడు, సీనియర్ నాయకులు గున్నం నరసింహారెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి కొలగాని కళ్యాణ్ చక్రవర్తి, ఉపాధ్యక్షులు కొల్లి శ్రీనివాసులునాయుడు, టౌన్ కార్యదర్శి నున్నాసంతోష్ కుమార్, ఆళ్ల మధుసూధన్ రావు, ఓబుల్ రెడ్డి, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడు బైపాస్‌లోని ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని ఉలవపాడు ఎంపిటిసి సయ్యద్ ఫజులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థుల తో ముట్టడించారు.అనంతరం పలు సూచనలు సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల జపిటిసి నాయకులు చేవూరి శ్రీనివాస మూర్తి పలువురు నాయకులు పాల్గొన్నారు.

దోమల నివారణకై నూతన ఫాగింగ్ మెషిన్లు:మేయర్ స్రవంతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో దోమల నివారణకై తీసుకుంటున్న చర్యలలో భాగంగా శానిటేషన్ విభాగానికి నూతనంగా 5 హ్యాండ్ హెల్డ్ ఫాగింగ్ మెషీన్లను మేయర్ స్రవంతి జయవర్ధన్ అందించారు. కార్యాలయం ప్రాంగణంలో ఫాగింగ్ మెషిన్ల పని తీరును శనివారం మేయర్ పరిశీలించి శానిటేషన్ సూపర్ వైజర్లకు అప్పగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా ఆయిల్ బాల్స్, 54 హ్యాండ్ స్ప్రేయర్ల ద్వారా మెలాథిన్ మందును పిచికారీ చేస్తున్నారని, ఆ ప్రక్రియతో డ్రైను కాలువల్లోని లార్వా దశలో ఉన్న దోమలన్నీ నశిస్తాయని తెలిపారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న 2 భారీ ఫాగింగ్ మెషిన్లతో ఎదిగిన దోమలు నశిస్తాయన్నారు. భారీ ఫాగింగ్ మెషిన్లు విశాలమైన రోడ్లు, వీధుల్లో మాత్రమే వినియోగించగలమని మేయర్ వివరించారు.అందువల్ల దాదాపుగా 3.5 లక్షలరూపాయలను వెచ్చించి నూతనంగా 5 హ్యాండ్ హెల్డ్ ఫాగింగ్ మెషిన్లను కొనుగోలు చేసామని, వాటి సహాయంతో కేవలం ఒక వ్యక్తి నడుచుకుంటూ లేదాటువీలర్ పైవెళుతూ ఫాగింగ్ చేయవచ్చని తెలిపారు. ఇరుకైన సందులు, చిన్నపాటి వీధులు, భవనాలు తదితర ప్రదేశాల్లోని దోమలను నూతన మెషిన్ల ద్వారా సమూలంగా నిర్మూలించవచ్చని మేయర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

విశ్వంపై విద్యార్థులకు సులభతర బోధన

విశాలాంధ్ర-ఆత్మకూరు : ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు జరుగుతున్న బోధన శిక్షణ కార్యక్రమంలో జెవివి నాయకులు, ఆత్మకూరు ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధాకర్ రెడ్డి విశ్వంపై విద్యా ర్థులకు సులభతర బోధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గత రెండు సంవత్సరాల నుంచి తయారుచేసిన పవర్ పాయింట్ ప్రజేంటేషన్ వివరాలను చర్చారూపంలో వివరించారు. ఆత్మకూరు మండల విద్యాశాఖాధికారి నజీర్ బాష కార్యక్రమం గురించి విస్తీకరించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు హరికృష్ణ, గంగాధర్, లక్కు కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన ఆత్మకూరు టీడీపీ నేతలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫజులుల్లాను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు టిడిపి రూరల్ అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి, మాజీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోడేటి వెంకటయ్య గారు, గోరే షబ్బీర్, మస్తాన్, నజీర్, దండు ప్రవీణ్, తాటిపర్తి పెంచలయ్య, ఒంటేరు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థితికి తీసుకురావాలి

- ప్రియదర్శిని మహిళామండలి అధ్యక్షురాలు ఖాదర్ బి

విశాలాంధ్ర - కావలి : పిల్లలను బాగా చదివించుకొని మంచి ఉన్నత స్థితికి చేరేలా తల్లిదండ్రులు ప్రయత్నించాలని ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఖాదర్ బి అన్నారు. శనివారం ముసునూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నందు ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బి ఆధ్వర్యంలో విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహాల్లో తల్లిదండ్రుల పాత్ర, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల మీద అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్, విశ్రాంత ఉప తహసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, ప్రసంగిస్తూ అతి చిన్న వయస్సులోనే ఆడపిల్లలకు బలవంతపు వివాహాలు జరిపించినందు వలన అనారోగ్య సమస్యలకు లోనై, శారీరకంగా, మానసికంగా, ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని 18 సంవత్సరాలు పూర్తి అయ్యేంత వరకు పెండ్లి చేయరాదని, కేవలం విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్ సాధ్యమౌతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన పెంచుకోవాలని, ఆడపిల్లల మీద చేయి వేసిన, అసభ్యంగా మాట్లాడిన తల్లిదండ్రులకు గాని, ఉపాధ్యాయులకు గానీ వెంటనే చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాష, నెల్లూరు జిల్లా బాల కార్మిక వ్యతిరేక సంస్థ కన్వీనర్ మహమ్మద్ అబ్దుల్ అలీం, విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ప్రసాద్ రావు, జాగో సంస్థ షేక్ జమీర్, టైమ్ టు హెల్ప్ రమేష్, గుడ్ మెన్ బ్రహ్మయ్య, ఆశ్రమ పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

రాపూరులో దోమలు నివారణ కు ఫాగింగ్

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులో దోమల నివారణకు రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ,వైసీపీ సీనియర్ నాయకులు,ఉప సర్పంచ్ బత్తిన పట్టాభి రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు అధికారుల చొరవతో దోమల నివారణకు ఫాగింగ్ యాం టీబయాటిక్ స్ప్రే" చేశారు.ప్రజల ఆరోగ్యమే తమ ఆరోగ్యంగా భావించి దోమల నివరణకై పంచాయతీ సిబ్బంది, ఫిట్టర్ పెంచలయ్య కలిసి ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణకు యాంటీ బయటిక్ స్ప్రే ఫాగింగ్ చేయించారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణంలోని బీసీ కాలనీ తెలుగు ప్రాథమిక పాఠశాలను స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు మొదటిగా ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను రక్షించగా రుచిగా ఉంది సార్ అని వారి జవాబు ఇవ్వగా భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు రుచిగా శుచిగా భోజనాన్ని తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. టాయిలెట్ క్లీనర్ ప్రతిరోజు మూడుసార్లు మరుగుదొడ్లను శుభ్రపరచాలని ఆయాకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎద్దాని సారథి గౌస్ బాషా మహమ్మద్ పాల్గొన్నారు.

వైద్యం కోసం కాకర్ల సాయం

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామానికి చెందిన గువ్వల క్రీస్తు వెన్నుపూస దెబ్బతిని మంచానికే పరిమిత అయ్యాడు శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన క్రీస్తు చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా క్రీస్తు కుటుంబ సభ్యులు కాకర్ల సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు రామ్మోహన్ ఆదిలక్ష్మమ్మ, అజయ్ రవి వెంకటమ్మ బ్రహ్మనాయుడు ట్రస్ట్ సభ్యులు తుమ్మల కిరణ్ చౌదరి జల్సా యాదవ్ హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వెలుగోనులో యానాదులతో ముఖా ముఖి - కెసి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని వెలుగోను యానాది కాలనిలో ఆదివారం యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె సి పెంచలయ్య యానాదులతో ముఖాముఖిలో పాల్గొంటారు.చట్ట సభల్లో అవకాశం,యానాదుల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా రాష్ట్ర పర్య టనలో బాగం గా ఉమ్మడి నెల్లూరు జిల్లా యానాది కాలనీల సందర్శనలో బాగంగా రాపూరు మండలంలోని వెలుగోను యానాది కాలనీలో యానాదులతో ముఖాముఖి కార్యక్రమం జరుగుతుందన్నారు.అందుబాటులో ఉన్న రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని యానాదుల సంక్షేమ సంఘ కమిటి తెలియజేశారు.

పదవీ విరమణ చేసిన తెలుగు పండిట్ గుర్రాలు

విశాలాంధ్ర-మనుబోలు: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జనవరి 31వ తేదీ పదవి విరమణ చేసిన గుర్రాల హల్లెలూయ కుమారిని బాలికల హై స్కూల్ హెచ్ఎం వసంతకుమారి సమక్షం లో శనివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఈ పదవి విరమణ సత్కార కార్యక్రమంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ. వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకటరమణారెడ్డి. వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి. ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి. ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరమ్మ. వైకాపా నాయకులు ముంగర రవీందర్ రెడ్డి దువ్వూరు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హల్లెలూయ కుమారి మనుబోలు బాలికల పాఠశాలలో నాలుగు సంవత్సరాలు పాటు పనిచేసి మంచి పేరు గడించారని కొనియాడారు. బాలుర హై స్కూల్ హెచ్ఎం డేవిడ్. మురళి రెడ్డి, రాదయ్య. బలరామయ్య. రఫీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆమెతో పాటు పనిచేసిన టీచర్లు. నాన్ టీచర్ స్టాఫ్ సత్కరించి బహుమతులను కానుకలను అందజేశారు. పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో చిల్లకూరు ఏపీ రెసిడెన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ కె మీరా సాహెబ్. అందురూస్ బాబు బాలికల హై స్కూల్ స్టాఫ్ ఎస్కే హసీనా ఎం ఉషాదేవి. చంద్ర లీల. అలివేలమ్మ ఎన్ శోభ.ఉష కుమారి పి ప్రమీలరాణి మృదుల పి పద్మ జయమ్మ నాగలక్ష్మి ఆర్ రమేష పీవీ రమేష్. పీవీ శివరామ్. ప్రియాంక. శ్రీలక్ష్మి. వేముల జయ కుమార్ స్టెల్లా దంపతులు. వేముల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సత్తా చాటిన ఆత్మకూరు బ్యాడ్మింటన్ క్రీడాకారులు

విశాలాంధ్ర-ఆత్మకూరు : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక క్రీడా సంబరం ఆడుదాం ఆంధ్రాలో ఆత్మకూరుకు చెందిన క్రీడాకారులు తమ సత్తాచాటారు. మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం సచివాలయం (22,23వార్డులు) పరిధిలోని బ్యాడ్మింటన్ కు క్రీడాకారులుగా నమోదు చేసుకున్న కె అశోక్, సీహెచ్ కార్తీకేయలు సచివాలయం, మండలస్థాయి, జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం స్థాయిలో రెండు గేముల్లో, మండల స్థాయిలో మూడు గేముల్లో, నియోజకవర్గస్థాయిలో మూడు గేముల్లో, జిల్లాస్థాయిలో మూడు గేముల్లో వరుసగా విజయం సాధించడం జరిగిందని, దీంతో తాము రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం నుంచి బ్యాడ్మింటన్ క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల వారిని నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వారిని అభినందించారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో మేయర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యార్థులకు క్రీడాపరికరాలు అందించిన మేయర్ స్రవంతిజయవర్ధన్ 12వ డివిజన్ పెద్ద చెరుకూరు గ్రామం యస్.టి కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పరికరాలు అందిచడం జరిగింది. విద్యార్థులతో కలిసి మేయర్ కొంత సమయం సరదాగా గడిపి,వారితో కలిసిభోజనంచేసారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయ వర్ధన్ మాట్లాడుతూ సీఎం జగన్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర ద్వారా క్రీడాకారులను, విద్యార్థులకు ట్యాబ్‌లను అందించి బైజ్యూస్ యాప్ ద్వారా వారి మేదస్సును పెంచు కునే విధంగా ముందుకు పోతూ, నాడు నేడు ద్వారా ప్రతి పాఠశాలను అభివృద్ధి చేస్తూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న పదాన్ని నిజం చేస్తున్న సీఎం స్ఫూరితో ఈ రోజు యస్టి కాలనీలో విద్యార్థులకు ఈ ఆట వస్తువులు అందించామన్నారు. ఈ కార్యక్రమం లో మేయర్ వెంట స్థానిక నాయకులు ప్రసన్నకుమార్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, బాబు, సరళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయాలు తనిఖీ చేసిన కమిషనర్ వికాస్ మర్మత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 50/1 ఖాజీ పేట, 50/2 కామాక్షి నగర్ కట్ట, 46/1 దండు వారివీధి, 46/3 బృందావనంవార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్మర్మత్ శనివారం తనిఖీ చేశారు. కులగణన కార్యక్రమాన్నిప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా చేర్చాలనిసూచించారు. ఆయుష్ మాన్ భారత్ కార్డులను అర్హులందరికీపంపిణీచేయాలనికమిషనర్ సూచించారు. అనంతరం సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాల యాల్లో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయా లని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి. సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపుఅందుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఎస్.ఏ. సమద్, సిబ్బంది పాల్గొన్నారు.

భద్రత ప్రమాణాలు తప్పక పాటించాలి : పోర్ట్ సిఓఓ రాజన్ బాబు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భద్రత ప్రమాణాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని అదానీ కృష్ణపట్నం పోర్టు సిఓఓరాజన్ బాబు తెలిపారు. శనివారం పోర్ట్‌లో నిర్వహించిన 35వ జాతీయరహదారులభద్రతవారోత్సవాలు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులుతప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకుని సురక్షితంగా ప్రయాణం సాగించాలని కోరారు. ఆదానికృష్ణపట్నం పోర్టులో భద్రత తోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ప్రమాద రహిత పోర్ట్ నిలిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.గత వారం రోజులుగా పోర్ట్ లో భద్రత వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించి ఉద్యోగులకు కార్మికులకు భద్రతపై అవగాహన కల్పించినట్లు ఆయన వివరించారు రహదారుల భద్రతపై నిర్వహించిన కొన్ని కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన వారికి ఆయన బహుమతులను అందించారు అలాగే అదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో కృష్ణపట్నం సర్కిల్ సీఐ వెంకటరెడ్డి ఎస్సై శ్రీనివాసరెడ్డి కలిసి అదాని విద్యా మందిర్ విద్యా ర్థులచే ముత్తుకూరులోర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రజల్లో రోడ్డుభద్రతాఅవగాహన కలిగేలా నినాదాలు చేస్తూ బస్టాండ్ సెం టర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు, సేఫ్టీ హెడ్ రామకృష్ణ,వివిధ విభాగాలు తదితరులు పాల్గొన్నారు.

60 మందికి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వం రావుఆధ్వర్యంలో, మహిళల కోసం ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కేంద్రంలో... 2 వ బ్యాచ్ కు ఇటీవల శిక్షణ పూర్తయింది. కాగా శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది మహిళలకు సర్టిఫికెట్లతోపాటు, ఉచితంగా కుట్టు మిషన్లు కూడా అందించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు హాజరై కుట్టుమిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలు స్వయంశక్తితో ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. శిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు ఆర్థిక చేదోడుగా నిలవాలని సూచించారు. ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుచేసిన ఇంటూరి నాగేశ్వరరావును అభినందించారు. మంగళగిరిలో నారా లోకేష్ నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం స్ఫూర్తితో, కందుకూరులో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామని, పేద మధ్యతరగతి కుటుంబాలలోని మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా ఉచితంగా మిషన్లు కూడా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగిస్తామని చెప్పారు.చివరిగా మహిళలంతా ఇంటూరి నాగేశ్వరరావును శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకురాలు కె. కుసుమకుమారి పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, పార్టీ నాయకులు ముచ్చు శ్రీను, గొంది నరసింగరావు, వడ్డేళ్ళ రవిచంద్ర, చుండూరి శ్రీను, చవిడిబోయిన వెంకటకృష్ణ, భవనాసి వెంకటేశ్వర్లు, దామా రాంబాబు, అత్తంటి వరప్రసాద్, ట్రైనర్లు లలిత, యాస్మిన్ నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖలో సభ్యునిగా డాక్టర్ సివి సుబ్రహ్మణ్యం నియామకం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖలో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ లో డిజిటల్ మిషన్ సభ్యులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సివి సుబ్రహ్మణ్యంను కేంద్ర ఆరోగ్య మంత్రి నియమించినట్లు ఉత్తర్వులు అందాయి. దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆయుష్ మానాభారత్ పథకాని పటిష్టంగా అములు చేయడం కోసం ఈ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఈ కమిటీకి చైర్మన్ గా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఉంటారని తెలిపారు. మన రాష్ట్రం నుంచి ఇద్దరకు మాత్రమే నియమించబడ్డారు. వారిలోఒకరు నెల్లూరుకు చెందినడాక్టర్ సివి సుబ్రహ్మణ్యం జయభారత్ హాస్పిటల్ కమిటీ సభ్యులుగా ఉన్నారు. నన్ను నియమించిన కేంద్ర మంత్రికి, నా నియామకానికి సహకరించిన వారికి ధన్యవాదములు. నా మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను ప్రజలకు కోసం ఉపయోగిస్తానని డాక్టర్ సి వి సుబ్రహ్మణ్యం తెలిపారు.

పెంచలకోన క్షేత్రంలో స్వామి కళ్యాణం,సహస్ర దీపాలంకరణ సేవ

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రంలో వెలసియున్న పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామికి శనివారం సందర్భంగా ఉదయంగం. 4 అభిషేకం,గం10.30.కి కళ్యాణోత్సవం,సాయంత్రం గం.5.30.లకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానా ర్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీపా లంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సర ఫరా,అన్నదానం కార్యక్రమాలను సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

సోమిరెడ్డికి టిక్కెట్ లేదు..కాకాణి జోస్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు:సర్వేపల్లి లో నేటికీ టిడిపి టికెట్ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఇవ్వలేదని, టిక్కెట్ రాకుండానే ప్రచారం చేయడం ఏంటని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మండలంలోని దువ్వూరు వారిపాలెం, డ మ్మాయిపాలెం పంచాయతీలలో వేసిన సిమెంట్ రోడ్లను, డ్రైనేజీ కాలువలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం పేరుతో బహిరంగ సభలు నిర్వహిస్తుంటే విశేషంగా ప్రజలు ఆదరిస్తున్నారని, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పోటీగా నిర్వహిస్తున్న సభలకు ప్రజలు లేక వెలవె ల పోతున్నాయని తెలిపారు. జగన్మోహన్ రెడ్డిపై నమ్మకంతో ప్రజలు వస్తున్నారని, చంద్రబాబు నాయుడు చెప్పే మాటలు నమ్మకం లేక ప్రజలు రావడం లేదన్నారు. ఈ సభలకు వస్తున్న ప్రజలను చూస్తే రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం తద్యమనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉందన్న రు. స్టార్ క్యాంపెనర్స్ గా ప్రజలే పక్కవారికి సైతం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను తెలియజేస్తూ వచ్చి ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి టిక్కెట్టు ఖరారు కాకపోవడంతో నిరసించి మాట్లాడలేకపోతున్నారన్నారు. టికెట్ లేకుండా గ్రామాల్లో ప్రచారం చేసుకుంటున్నాడని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా సర్వేపల్లిలో ఓడిపోతే దేశంలోనే ఒకే నియోజకవర్గంలో ఐదు సార్లు ఓడిపోయిన ఘనత సోమిరెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గం డవరపు సుగుణ, నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్నపరెడ్డి, గోపాల్ రెడ్డి, చెం గారెడ్డి, కోదండరామిరెడ్డి, కోటారెడ్డి, గిరిధర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అన్నా బత్తిన వెంకటాచలపతి, జమీల్ భాష, మస్తాన్, దయాకర్ రెడ్డి, పాముల శ్రీనివాసులు, మూగ రామయ్య, ఎంపీటీసీ సభ్యులు దువ్వూరు మంజుల, మూగ కీర్తి, చీకిరి సీనమ్మ, సర్పంచులు హారతి, హారిక రెడ్డి, అన్న బత్తిన కృష్ణవేణి, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేపు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి : బిటిఏ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు,ఆర్థికబకాయిల తక్షణవిడుదల కొరకుబిటిఏతలపెట్టిన మహాధర్నా కార్యక్రమంఫిబ్రవరి5 విజయవాడ ధర్నా చౌక్ జరుగుతుందన్నారు. ఈ ధర్నాకు నెల్లూరు జిల్లా నుండి వందలాదిమంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని బిటిఏ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిలు మణి సుబ్బు ,మాస ప్రసాదులు ఒక కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను ఏ ఒక్కటి కూడా పరిష్కరించకుండా సాచివేత ధోరణితో వ్యవహరిస్తూ ఉందని, ఉపాధ్యాయులను వేధిస్తోందని వాపోయారు.ప్రభుత్వం ఇప్పటికైన వైఖరి మార్చుకొని సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటి, ఆత్మకూరు రూరల్ . కావలి రూరల్, దుత్తలూరు, వింజమూరు, సీతారామపురం, కొండాపురం, కలిగిరి, దగదర్తి, అల్లూరు, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, ఇందుకూరుపేట, పొదలకూరు, కలువాయి, సైదాపురం, వెంకటాచలం, అనంతసాగరం, సంగం, ఎ.ఎస్.పేట, చేజర్ల,
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332